ప్రజాశక్తి

శుక్రవారం 9 ఆగస్టు 2024

5


శ్రీ సత్యసాయి



జీడిపల్లి రిజర్వాయర్‌కు కృష్ణా జలాలు

ప్రజాశక్తి-బెళుగుప్ప

జీడిపల్లి రిజర్వాయర్ వైపు కృష్ణా జలాలు పరవళ్లు తొక్కుతున్నాయి. శ్రీశైలం మల్యాల నుంచి కష్ణా జిలాలు రాగులుపాడు పంప్ హౌస్‌కు బుధవారం చేరుకున్నాయి. అక్కడి నుంచి రెండు పంపులు ద్వారా జీడిపల్లికి కష్ణ జలాలను పంపుతున్నారు. గురువారం ఐదు గంటలకు జీడిపల్లి రిజర్వాయర్‌కు నీరు చేరుకున్నాయి. ఈ సందర్భంగా హెచ్‌ఎన్‌ఎస్ అధికారి ఫకృద్దీన్ మాట్లాడుతూ జీడిపల్లి సామర్థ్యం 1.68 టిఎంసిలు కాగా గురువారం నాడు కృష్ణా జలాలు చేరాయి. వారం రోజుల్లో మొత్తం వచ్చే అవకాశం ఉందన్నారు. కష్ణా జలాలు రావడంతో నీటిని చూసేందుకు పెద్ద ఎత్తున రైతులు, ప్రజలు రిజర్వాయర్ వద్దకు పెద్దఎత్తున చేరుకున్నారు.



జీడిపల్లి రిజర్వాయర్ వైపు వస్తున్న కృష్ణా జలాలు

అదును దాటాక వానలు..!

◆ రెండు రోజులుగా అక్కడక్కడ వర్షం ◆ గురువారం నాడు ఉమ్మడి జిల్లాలో మోస్తరు వాన



యల్లనూరులో గురువారం నాడు కురుస్తున్న వర్షం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఖరీఫ్ అదును దాటాక జిల్లాలో అక్కడక్కడ వర్షపాతం నమోదవుతోంది. గడిచిన రెండు రోజులుగా వేరువేరు ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షపాతం నమోదయింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమయ్యాక జూన్ నెలలో అత్యధికంగా వర్షపాతం నమోదయినప్పటికీ జులై నెలలో పూర్తిగా వర్షాభావం నెలకొంది. ప్రధాన పంట అయిన వేరుశనగను రైతులు సాగు చేసుకోలేకపోయారు. ఆగస్టు ప్రారంభంలో ఇక వేరుశనగ వేసినా దిగుబడులు రావని రైతులు ఈ పంట సాగు చేసుకోలేరు. ఇక ప్రత్యామ్నాయమై మార్గం కానుంది. ఇకపోతే రెండు రోజులు పడుతున్న వర్షాలతనైనా రైతులకు కొంత ఊరట లభించనుంది. పడిన అరొకర వర్షాలకే కొంత మంది రైతులు పంటలు సాగు చేసియున్నారు. జిల్లాలో సుమారు రెండు లక్షల ఎకరాల్లో ఇప్పటికి పంటలు సాగై ఉన్నాయి. ఆ పంటలకైనా కొంత నీటి సమస్య తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి.

విడపనకల్లులో మోస్తరు వర్షం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గురువారం నాడు వర్షం కురసింది. విడపనకల్లులో మోస్తరు వర్షపాతం నమోదయింది. 42 మిల్లీమీటర్ల మేరకు వర్షపాతం పడింది. ఆ తరువాత బొమ్మనహళ్, కణేకల్ మండలాల్లోనే కాకుండా అనంతపురం నగరంలోనూ రాత్రి వర్షపాతం నమోదయింది. అటు సత్యసాయి జిల్లాలోనూ పుట్టపర్తితో పాటు పలు ప్రాంతాల్లో వర్షం కురసింది. మొత్తంగా చూసినప్పుడు ఈ నెలలో 18 మిల్లీమీటర్లు ఇప్పటి వరకు కురవాల్సి ఉండగా 11 మిల్లీమీటర్లు నమోదయింది. సాధారణం కంటే తక్కువే అయినా జులై నెలతో పోలిస్తే కొంత మెరుగ్గానే పడినట్టయింది. జులై నెలలో సాధారణ వర్షపాతం 63.9 మిల్లీమీటర్లు కురవాల్సి ఉండగా 24.4 మిల్లీమీటర్ల మాత్రమే పడింది. అంటే సాధారణం కంటే 61 శాతం వర్షపాతం లోటుంది. ఈ నెలలోనూ సగటున 40 శాతంపైగానే వర్షపాతం పడాల్సి ఉంది. రెండు రోజులుగా పడుతున్న వర్షాలతో సాధారణ వర్షపాతం స్థాయికి ఈ నెలలో వచ్చే అవకాశాలున్నట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తంగా జూన్ నుంచి ఇప్పటి వరకు చూస్తే మాత్రం సాధారణం కంటే అధిక వర్షాలే పడినట్టు కనిపిస్తున్నాయి. జూన్ నెలలో సాధారణ వర్షపాతం 61 మిల్లీమీటర్లు కురవాల్సి ఉండగా 147.7 మిల్లీమీటర్లు నమోదయింది. సాధారణం కంటే 142.1 శాతం అధికంగా పడింది. జులై నెలలో సాధారణం 63.9 మిల్లీమీటర్లకుగానూ 24.4 మిల్లీమీటర్లు నమోదయింది. సాధారణం కంటే 61.8 శాతం తక్కువగా పడింది. ఈనెలలోనూ ఇంకా సాధారణ వర్షపాతం నమోదవలేదు. మొత్తంగా సీజన్ ప్రారంభం నుంచి చూస్తే 141.2 మిల్లీమీటర్లు కురవాల్సి ఉండగా 181 మిల్లీమీటర్లు పడింది. సాధారణం కంటే 28 శాతం అధికంగా వర్షపాతం నమోదయింది.

ప్రత్యామ్నాయమే దిక్కు

ఖరీఫ్‌లో అనంతపురం జిల్లాలో ఎనిమిది లక్షల ఎకరాల్లో పంటలు సాగవాల్సి ఉండగా రెండు లక్షల ఎకరాల్లో మాత్రమే ఇప్పటి వరకు పంటలు సాగయ్యాయి. ఆరు లక్షల ఎకరాలకుపైగా బీడుంది. సాగుకు కీలకమైన జులై నెలలోనే పడకపోవడంతో ఇక ప్రధాన పంటల సాగు చేయడం సాధ్యపడదు. దీంతో ఇక ప్రత్యామ్నాయ పంటల వైపే రైతులు వెళ్లక తప్పదు. ఈ మేరకు జిల్లా వ్యవసాయ శాఖ ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించింది. ఏ మేరకు ఈ పంటలు సాగు చేయవచ్చున్న అంచనాలను ఇది వరకే వేశారు.



సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో కురుస్తున్న వర్షం

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : కలెక్టర్



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ టిఎస్.చేతన్

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టిఎస్.చేతన్ ఏజెన్సీ నిర్వాహకులు, ఉపాధ్యాయులను ఆదేశించారు. గురువారం నాడు పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజనాన్ని రుచి చూసి, విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలలో విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. పాఠశాల ఆవరణములో పెంచిన మొక్కలు, నర్సరీని పరిశీలించారు.

ప్రజల మనిషి బుద్ధదేవ్ భట్టాచార్య : ఇంతియాజ్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

11 సంవత్సరాల పాటు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా పని చేసి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిన బుద్ధదేవ్ భట్టాచార్య ప్రజల మనిషిని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ తెలిపారు. ఆయన మరణం సిపిఎం, ప్రజలకు తీరని లోటన్నారు. చిన్న వయసులోనే ఆయన విద్యార్థి నాయకుడిగా పోరాటబాట పట్టారన్నారు. అంచెలంచెలుగా ఎదిగి పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి 11 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పని చేశారని చెప్పారు. ఆయన ముఖ్యమంత్రిగా ఆ రాష్ట్రంలో ప్రజలకు అందించిన సేవలు మరువలేనివి అన్నారు. తుది శ్వాస వరకు సిపిఎం, ప్రజల కోసం పనిచేశారని కొనియాడారు.

ఎంవి.రమణ మృతి బాధాకరం

ఉమ్మడి జిల్లాలో సిపిఐ సీనియర్ నాయకునిగా ఉండి, ఎన్నో ప్రజా పోరాటాలలో పాల్గొన్న ఎన్‌వి.రమణ మృతి బాధాకరం అని ఇంతియాజ్ తెలిపారు. కార్మికులు, రైతులు, పేదల కోసం ఆయన అలుపెరగని పోరాటం చేశారన్నారు. ఆయన పోరాటం వామపక్ష ఉద్యమాలకు స్ఫూర్తిదాయం అన్నారు.

యానిమేటర్ ఆత్మహత్యాయత్నం



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యానిమేటర్

ప్రజాశక్తి-చిలమత్తూరు

మండల పరిధిలోని చేనేపల్లి గ్రామానికి చెందిన యానిమేటర్ సుగుణమ్మ ఆత్మహత్యకు యత్నించింది. అకారణంగా తనను తొలగించడాన్ని నిరసిస్తూ ఆమె సెల్ఫీ వీడియో తీసి నైల్ పాలీస్ తాగి ఆత్మహత్యకు యత్నించింది. యానిమేటర్‌గా తొలిగించామని స్వయం సహాయక సంఘాలకు సంబందించిన పుస్తకాలను ఇచ్చేయాలని సిసి అడగగ మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు గుర్తించి ఆమెను చికిత్స నిమిత్తం చిలమత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఎటువంటి ప్రాణాప్రాయం లేదని తెలిపారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ఆసుపత్రికి తరలించారు. తన భర్త వికలాంగుడని, తమ కుటుంబానికి యానిమేటర్ వత్తే జీవనోపాధి అని ఆమె తెలిపారు. తన ఆత్మహత్యా యత్నంకు గ్రామంలోని కొందరు టీడీపి నాయకులు కారణం అని వీడియోలో తెలిపారు. కాగా ఈ ఘటనపై ఎపిఎం భారతిని వివరణ కోరగా తాము యానిమేటర్‌గా ఆమె తొలగించలేదని తెలిపారు.

నేడు తాగునీటి సరఫరా కార్మికుల నిరసన

అనంతపురం కలెక్టరేట్ : దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ శ్రీ సత్యసాయి , శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా పథకం కార్మికులు శుక్రవారం నాడు అనంతపురం కలెక్టరేట్ ఎదుట నిరసన చేపడుతున్నట్లు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీసత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా పథకం కార్మికుల యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.ఓబులు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో శ్రీ సత్యసాయి, శ్రీరామ్ రెడ్డి తాగునీటి సరఫరా పథకం ద్వారా 2000 గ్రామాలకు తాగునీరు అందిస్తూ ఎన్నో సంవత్సరాలుగా 1300 మంది కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. ఈ సంస్థలను నిర్వీర్యం చేసి రద్దు చేసే కుట్రలో భాగంగా 2023 సంవత్సరంలో గత ప్రభుత్వం క్వాలిటీ కంట్రోల్ క్వాలిటీ అష్యూరెన్స్‌కమిటీ (క్యూసి, క్యూఎ) రిపోర్ట్ ఇచ్చిందన్నారు. దీని వల్ల సగం మంది కార్మికులు తొలగించబడుతారని తెలిపారు. ఇప్పటికే పని భారంతో ఉన్న కార్మికులను పొమ్మనకుండా పొగ పెట్టడమే అవుతుందన్నారు. అందుకే దీనిని రద్దు చేయాలన్నారు. శ్రీసత్యసాయి, శ్రీరామిరెడ్డి కార్మికులకు బకాయి జీతాలు, పిఎఫ్, ఇయస్ఐ, చెల్లించాలని, సమ్మె సందర్భంగా జరిగిన ఒప్పదం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టి, కలెక్టర్‌కు వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. కార్మికులు అందరూ హాజరై జయప్రదం చేయాలని యూనియన్ నాయకులు కె.ఉపేంద్ర, తిప్పేస్వామి, కె.రాము, మధుసూదన, జి.రాము, అర్.ఎర్రిస్వామి కోరారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

మాజీ మంత్రి ఉషశ్రీచరణ్



మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఉషశ్రీచరణ్

సోమందేపల్లి : వైసిపి కార్యకర్తలకు అండగా ఉంటామని మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ భరోసా ఇచ్చారు. ఎంపిటిసి సాయిరాం సోదరుడు గత వారంలో మృతి చెందగా ఉషశ్రీచరణ్ గురువా రం వారి ఇంటికెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే మండలంలోని పందిపర్తి గ్రామంలో వైసిపి నాయకులు గజేంద్రతో కలిసి పలువురు కార్యకర్తలను పరామర్శించారు. ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన హామీలను గాలికి వదిలి, వైసిపి కార్యకర్తలపై దాడులకు పాల్పడుతోందని మండిపడ్డారు. వైసిపి కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం హామీలపై శ్రద్ధ వహించి ప్రజలకు సేవ చేయాలని హితవు పలికారు. ఆమె వెంట జడ్పిటిసి అశోక్, సర్పంచి కిష్టప్ప, మాజీ సర్పంచి రమాకాంత్‌రెడ్డి, నరసింహమూర్తి, కంబాలప్ప, సూర్యప్రతాప్‌రెడ్డి ఉన్నారు.

శ్రీవారి సన్నిధిలో గుండుమల తిప్పేస్వామి



తిరుమలలో కుటుంబ సభ్యులతో గుండుమల తిప్పేస్వామి

మడకశిర రూరల్ : టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గురువారం కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అంతకు ముందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని సత్కరించి స్వామివారి ప్రసాదం అందజేశారు.

ఎస్‌ఎంసి ఎన్నికల్లో ఉద్రిక్తత

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం రూరల్ మండలంలో గురువారం జరిగిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు మలగూరు మినహా అన్ని పాఠశాలల్లో ప్రశాతంగా ముగిశాయి. మలగూరు ప్రాథమిక పాఠశాల ఎన్నికలో ఘర్షణ వాతావరణం నెలకొంది. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికల్లో వైసిపి సానుభూతిపరురాలు లావణ్య గెలిచిందని టిడిపి నాయకులు దౌర్జన్యానికి పాల్పడ్డారు. గెలిచిన లావణ్యకు పూర్తి స్థాయి మెజార్టీ ఉన్నా టిడిపి నాయకులు ఒత్తిడితో స్కూల్ హెచ్ఎం డిక్లేర్ చేయడానికి వెనుకాడారు. టిడిపి నాయకులు పాఠశాలలో ఎన్నికలు జరుగుతున్న గదిలోకి దూసుకు వచ్చి హెడ్మాస్టర్లతో ఎన్నికలు వాయిదా వేయాలని కేకలు పెట్టి తోపులాటలు చేసి డిక్లరేషన్ ఇవ్వకుండా అడ్డుకున్నారు. దీంతో హెడ్మాస్టర్ మరోసారి ఎన్నికలు నిర్వహించగా 30 మంది సభ్యులలో 22 మంది లావణ్యకు మద్దతుగా నిలిచారు. దీంతో రెచ్చిపోయిన టిడిపి నాయకులు మరో రోజుకు వాయిదా వేయాలంటూ హెడ్మాస్టర్‌తో వాగ్వాదానికి దిగారు. బెదిరింపు చర్యలకు పాల్పడ్డారు. అధికారంలో ఉన్న తమను గెలిపించకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. పోలీసులు వారిని అడ్డుకోకుండా మద్దతుగా నిలిచిన సభ్యులను బయటకు పంపించేసారు. ఇంతలో సిఐ, పోలీసులు అక్కడ చేరుకుని టిడిపి నాయకులకు మద్దతుగా వైసిపి నాయకులను అక్కడనుండి పంపించి మరోరోజు ఎన్నిక పెట్టుకోవాలని వైసిపి మద్దతు దారులను అక్కడి నుంచి పంపించారు. చివరకు టిడిపి నాయకుల ఒత్తిడితో హెడ్మాస్టర్ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలను వాయిదా వేశారు. మద్దతుదారులతో గెలిచిన తనకు డిక్లరేషన్ ఇవ్వాలని లావణ్య పాఠశాల ముందు ధర్నా చేశారు. పోలీసులు లావణ్య మద్దతుదారులను పాఠశాల నుండి బయటకు పంపించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ గెలిచిన తనకు డిక్లరేషన్ ఇవ్వకుండా ఇలా బయటికి గెంటేయడం ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు. అయితే ప్రజాస్వామ్య బద్దంగా జరిగిన ఎన్నికల్లో గెలచిన వారికి డిక్లరేషన్ ఇవ్వాల్సిన హెచ్ఎం ఇవ్వకుండా అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో ఏకపక్షంగా వ్యవహరించడం, న్యాయం వైపు నిలవాల్సిన పోలీసులు సైతం అధికార పార్టీ నేతల వైపు ఉండడంతో గ్రామస్తులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.

మలగూరు, బత్తలపల్లిలో వాయిదా

జిల్లా వ్యాప్తంగా గురువారం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ(ఎస్‌ఎంసి) ఎన్నికలు నిర్వహించారు. దాదాపు అన్ని పాఠశాలల్లో ఎన్నికలు సజావుగా జరిగాయి. అయితే అనివార్య కారణాల వల్ల హిందూపురం రూరల్ మండలంలోని మలగూరు ప్రాథమిక పాఠశాల, బత్తలపల్లిలోని మహాత్మ జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలలో ఎన్నికలను విద్యా శాఖ అధికారులు వాయిదా వేశారు.



బత్తలపల్లిలోని మహాత్మ జ్యోతి పూలే పాఠశాల వద్ద ఇరు వర్గాలకు సర్ది చెబుతున్న పోలీసులు



ఫలితాలు ప్రకటించాలని డిమాండ్ చేస్తూ మలగూరు పాఠశాల ముందు ఆందోళన చేస్తున్న వైసిపి మద్దతుదారులు

బత్తలపల్లి : బత్తలపల్లిలోని మహాత్మ జ్యోతి పూలే బాలుర గురుకుల పాఠశాల కమిటీ ఎన్నికల్లో ఉద్రిక్తత చోటు చేసుకుంది. టిడిపి, బిజెపి నాయకుల మధ్య నెలకొన్న వివాదంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో విద్యాశాఖ అధికారులు ఎన్నికను వాయిదా వేశారు. గురువారం పాఠశాల యాజమాన్యం ఎన్నికల నిర్వహణలో భాగంగా మహాత్మ జ్యోతిపూలే గురుకుల పాఠశాలలో యధావిధిగా ఎన్నికల నిర్వహణకు అధికారులు సమాయత్తమయ్యారు. మండలానికి చెందిన బిజెపి టిడిపి నాయకులు పాఠశాల వద్దకు భారీగా చేరుకున్నారు. ప్రస్తుత చైర్మన్ కొడవండ్లపల్లి చంద్రశేఖర్‌కు బిజెపి నాయకులు కోటి సూర్య ప్రకాష్ బాబు మద్దతివ్వడంతో టిడిపి నాయకులు అడ్డు చెప్పారు. దీంతో రెండుగ్రూపుల మధ్య ఉద్రిక్తత నెలకొంది. ఎన్నికలు రసాభాసగా మారడంతో సిఐ ఆరోహణరావు, ఎస్ఐ శ్రీనివాసులు ఇరువర్గాలకు సర్ది చెప్పాల్సి వచ్చింది. టీడీపీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి వర్గం గురుకుల పాఠశాలలో నామినేషన్ వేయడానికి రాగా విద్యార్థుల తల్లిదండ్రులు తక్కువగా రావడంతో పాఠశాల బయట వేచి చూస్తున్నాడు. ఈ సందర్భంలో బిజెపి నాయకుడు కోటి సూర్యప్రకాష్‌బాబు తాజా మాజీ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌తో నామినేషన్ వేయించడానికి తీసుకురావడంతో వైసీపీకి చెందిన వారితో ఎలా నామినేషన్ వేయిస్తారంటూ వాదనకు దిగారు.ఈ సందర్భంలో ఘర్షణ వాతావరణం నెలకొంది. సిఐ ఆరోహణరావు,ఎస్ఐ శ్రీనివాసులు,పోలీసులు జోక్యం చేసుకొని ఇరువర్గాల వారిని చెదరగొట్టారు. కోరం లేనందున ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు ధర్మవరం ఎంఇఒ గోపాల్ నాయక్ ప్రకటించారు. తిరిగి ఎన్నిక తేదీని త్వరలోనే ప్రకటిస్తామన్నారు.

అంగన్వాడీ కేంద్రం పక్కనే కల్లు దుకాణం

పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-రొద్దం

మండలంలోని ఉప్పర్లపల్లి గ్రామ శివారులో అంగన్వాడీ కేంద్రం నిర్వహిస్తున్నారు. ఈ కేంద్రం సమీపంలో చెరుకూరు గ్రామానికి చెందిన వారు కల్లు దుకాణం ఏర్పాటు చేసుకొని కల్లు విక్రయిస్తు న్నారు. దీంతో ఆ ప్రాంతంలో కల్లు సీసాలు వేయడం, కల్లు తాగిన వ్యక్తులు మత్తులో అసభ్య మాటలు మాట్లాడడం, గోల గోల చేయడం జరుగుతోంది. దీంతో అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నపిల్లల తల్లులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంత జరుగుతున్నా పోలీసులు కానీ, ఐసిడిఎస్ అధికారులు కానీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి కల్లు దుకాణాన్ని మరోచోటుకి మార్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



అంగన్వాడీ కేంద్రం పక్కనే ఏర్పాటు చేసిన కల్లు దుకాణం



బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సిపిఎం నాయకులు

బుద్ధదేవ్ భట్టాచార్య మృతికి నివాళి

పెనుకొండ : సిపిఎం సీనియర్ నాయకులు, పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ బుద్ధదేవ్ భట్టాచార్య అకాల మరణం బాధాకరమని సిపిఎం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో గురువారం బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ఆయన మరణం తీరని లోటు అన్నారు. ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలం పని చేసి ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం పొందారని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు హరి, రమేష్, బాబావలి, బాబమ్మ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన తహశీల్దార్

రొద్దం : రాష్ట్ర బిసి సంక్షేమ, జౌళి శాఖల మంత్రి సవితను గురువారం నూతన తహశీల్దార్ నాగేంద్ర, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, టిడిపి మండల నాయకులు పెనుకొండ పట్టణంలోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మండల సర్వేయర్ మైనుద్దీన్, సర్వేయర్ సురేష్, శంకర, కంబాలపల్లి సర్పంచి మంజు, టైలర్ ఆంజనేయులు, మాజీ ఎంపీపీ నరసింహులు, శ్రీనాథ్‌చౌదరి, మురళి ఉన్నారు.



మంత్రి సవితకు పూలమొక్క అందజేస్తున్న తహశీల్దార్ నాగేంద్ర

'డెంటల్ ల్యాబ్ తెరవాల్సిందే'

ప్రజాశక్తి-హిందూపురం

జిల్లా స్థాయి హోదా కలిగిన హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో డెంటల్ ల్యాబ్ ను వెంటనే తెరవాలని రాజకీయ పార్టీల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ల్యాబ్‌ను వెంటనే తెరవాలని డిమాండ్ చేస్తు గురువారం స్థానిక ప్రభుత్వాసుపత్రి ముందు నిరసన వ్యక్తం చేసి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రోహిల్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ల్యాబ్ లో పనిచేసే సాంకేతిక సహాయకుడు తనకు పని రాదని చెప్పడంతో ఈ ల్యాబ్ ను మూసి వేయడం సరికాదన్నారు. అన్ని వసతులు ఉన్నా కేవలం ఒక ల్యాబ్ సాంకేతిక సహాయకుడి అసమర్థత వల్ల పేద ప్రజలు వేలాది రూపాయలు ప్రైవేటు ఆసుపత్రిలో వెచ్చించాల్సి వస్తోందని వాపోయారు. ఇలాంటి పరిస్థితులు కల్పించిన సంబంధిత సాంకేతిక సహాయకుడిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్యామ్ కిరణ్, బీఎస్పీ శ్రీరాములు, ఆర్ఎస్పీ శ్రీనివాసులు, ఎంఐఎం మున్నా తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా విద్యార్థినులకు అభినందనలు

బత్తలపల్లి : బత్తలపల్లి ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌లో జరిగిన బాలికల రూరల్ అథ్లెటిక్స్ మీట్‌లో గెలుపొందిన విద్యార్థినులను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. గురువారం మండలంలోని రామాపురం జడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థినులు బత్తలపల్లిలో ఏరియా లెవెల్ అథ్లెటిక్ పోటీలలో 8 మెడల్స్ సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటనాయుడు, ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మి నారాయణ తెలిపారు. అండర్ – 16 విభాగంలో కాంచన లాంగ్ జంప్‌లో మొదటి స్థానం, షాట్ పుట్‌లో శిరీష మొదటి స్థానం, 100 మీటర్ల పరుగు పందెంలో చందన 2 వ స్థానం, 200 మీటర్ల పరుగు పందెంలో పవిత్ర 2వ స్థానం, షాట్ పుట్ లో చరిత మూడవ స్థానం సాధించినట్లు చెప్పారు. అండర్ – 14 విభాగంలో జశ్విత లాంగ్ జంప్ మొదటి స్థానం, భువనేశ్వరి షాట్ పుట్ రెండవ స్థానం, చరిత షాట్ పుట్ మూడవ స్థానంలో నిలిచిందన్నారు. విజయం సాధించడం పట్ల స్కూల్ కమిటీ చైర్మన్ రాజకుళ్లాయప్ప, ఉపాధ్యాయులు, హర్షం వ్యక్తం చేశారు.

ఆవాజ్ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - ముదిగుబ్బ

స్థానిక షాదీమహల్‌లో సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న అధ్యక్షతన గురువారం నిర్వహించిన సమావేశంలో ఆవాజ్ కమిటీని ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర అవాజ్‌కమిటీ మాజీ అధ్యక్షులు ఎం ఇంతియాజ్, కదిరి సిఐటియు నాయకులు నరసింహులు హాజరయ్యారు. మండల ఆవాజ్ కమిటీ గౌరవాధ్యక్షులుగా ఫక్రుద్దీన్, అధ్యక్షులుగా మహమ్మద్ రఫీ, ప్రధాన కార్యదర్శిగా బాబ్జాన్, కోశాధికారిగా నౌషాద్‌తో పాటు 16 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇంతియాజ్

ప్రజాశక్తి
www.prajasakti.com

ప్రశాంతంగా ఎస్‌ఎంసి ఎన్నికలు





ధర్మవరం మండలంలోని విద్యాకమిటీ ఛైర్మన్, వైస్ చైర్మన్లను సన్మానిస్తున్న దృశ్యం



గరుగు మల్లికార్జునను సన్మానిస్తున్న దృశ్యం

జిల్లావ్యాప్తంగా ఆయా పాఠశాలల్లో గురువారం జరిగిన విద్యాకమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. పలుచోట్ల ఏకగ్రీవంగా విద్యాకమిటీ ఎన్నికలు జరిగాయి. బత్తలపల్లి, హిందూపురం మండలాల్లోని రెండు పాఠశాల్లో జరిగిన ఎన్నికల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో ఆ రెండు పాఠశాలల్లో ఎన్నికలు వాయిదా వేశారు. సోమందేపల్లి మండలంలోని ఓ పాఠశాలలో కోరం లేకపోవటంతో ఎన్నికలు వాయిదా వేశారు.

ప్రజాశక్తి- బుక్కపట్నం

మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యా కమిటీ ఛైర్‌పర్సన్‌గా పుష్పవతి రమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రహిమాన్ అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. బాలుర ఉన్నత పాఠశాల ఛైర్మన్‌గా నారాయణస్వామిని ఎన్నుకున్నారు. మండలంలోని పలు పాఠశాలలో కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా బాలికల ఉన్నత పాఠశాల ఛైర్‌పర్సన్ పుష్పవతి రమణ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ ఎన్నికలను ఎంఇఒలు గోపాల్ నాయక్, మోహన్ బాబు పర్యవేక్షించారు.

చిలమత్తూరు : మండల వ్యాప్తంగా 75 పాఠశాలల్లో ఎస్‌ఎంసి ఎన్నికలు నిర్వహించినట్లు ఎంఇఒ నాగరాజు నాయక్ తెలిపారు. ఈ మేరకు మండలంలోని 59 ప్రాథమిక, 8 ప్రాథమికోన్నత,8 ఉన్నత పాఠశాలలో ఎన్నికలను నిబంధనలు ప్రకారం నిర్వహించామన్నారు.

కొత్తచెరువు :మండల వ్యాప్తంగా42 ప్రభుత్వ పాఠశాలలకు విద్యా కమిటీ ఎన్నికలను గురువారం ఆయా పాఠశాల హెచ్‌ఎంల ఆధ్వర్యంలో నిర్వహించారు. 7 జిల్లా పరిషత్, 35 ప్రాథమిక ,ప్రాథమిక ఉన్నత పాఠశాలలకు సంబంధించిన విద్యాకమిటీలను ఎన్నుకున్నారు. కొత్తచెరువు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల చైర్మన్‌గా దాసరి శ్రీనివాసులు, బాలుర ఉన్నత పాఠశాల చైర్మన్‌గా భాస్కర్, బండ్లపల్లి జడ్పీహెచ్‌ఎస్ ఛైర్‌పర్సన్‌గా ఎం నాగలక్ష్మి, ెన్నరాశి పల్లి జడ్పీ హెచ్‌ఎస్ చైర్మన్ లింగమయ్య, తలమర్ల జడ్పీహెచ్‌ఎస్ చైర్మన్ పి ప్రకాష్ , కోడపగానిపల్లె జడ్పీహెచ్‌ఎస్ చైర్మన్ నవీన్ కుమార్, కేశాపురం జడ్పీహెచ్‌ఎస్ చైర్మన్ రామకృష్ణను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ రాజా రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో ఎంఇఒ జయచంద్ర, ఆయా పాఠశాల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నల్లచెరువు : మండలము లోని 45 ప్రాథమిక, 3 ప్రాథమికోన్నత ,5 ఉన్నత పాఠశాలల్లో విద్యాకమిటీ ఎన్నికలు సజావుగా జరిగాయి.

తనకల్లు : మండల పరిధిలోని ఆయా గ్రామాల పాఠశాలల్లో గురువారం జరిగిన పాఠశాల కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. తనకల్లు హై స్కూల్ చైర్మన్‌గా రవిచంద్ర, కెజిబివి కమిటీ ఛైర్‌పర్సన్‌గా నాజియా, సిజి ప్రాజెక్టులోని ఎస్టి గురుకుల పాఠశాల కమిటీ ఛైర్‌పర్సన్‌గా జయమ్మను ఎన్నుకున్నట్లు అధికారులు తెలిపారు.

గాండ్లపెంట : మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన విద్యాకమిటీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు ఎంఇఒలు కృష్ణానాయక్, శ్రీనివాసులు తెలిపారు. పలు పాఠశాలల్లో ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు చెప్పారు. స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల చైర్మన్‌గా రెడ్డి నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నల్లమాడ : మండలంలోని కెజిబివి విద్యా కమిటీ ఛైర్మన్‌గా పొరకల నారాయణస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మైలే శంకర్, నాయకులు నాగభూషణం నాయుడు, బాబావలి, రషీద్ ఖాన్, రామచంద్ర, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : పట్టణంలోని వీవర్స్ కాలనీ హైస్కూల్ కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకొన్నారు. పాఠశాల హెచ్‌ఎం నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ ఛైర్‌పర్సన్‌గా జానకి, వైస్‌ఛైర్మన్‌గా ఆంజనేయులుతో పాటు 22 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు పాఠశాల హెచ్‌ఎం నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణ అధికారి గోరంట్ల మండల విద్యాధికారితోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవపురంలోని పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక కషి చేస్తానని ఆ పాఠశాల యాజమాన్య కమిటీ నూతన చైర్మన్ ఎస్ .మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. గురువారం మునిసిపల్ పాఠశాలలో జరిగిన విద్యాకమిటీ ఎన్నికల్లో మహ్మద్‌రఫీని ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్ గా ఎం. శిల్పావతి, సభ్యులుగా బాబు, అనిత, భాగ్యమ్మ, ముత్యాలమ్మ, అనూష, సాహినాబాను, అర్షాన్ అలీ, సరిత, రాము, ఇమ్రాన్, ఆదిలక్ష్మి, రాజేశ్వరి, ఖాజా బాబా తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన టిడిపి వార్డు ఇన్‌ఛార్జి భీమినేని ప్రసాద్ నాయుడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టిడిపి నాయకులు కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి వార్డు ఇన్‌ఛార్జి భీమినేని ప్రసాద్ నాయుడు, ప్రధానోపాధ్యాయులు నాగప్ప, సచివాలయ అడ్మిన్ సాయి ప్రకాష్, టిడిపి నాయకులు జెసిబి సూరి, చీమల రామాంజి, బెస్త సూరి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగాధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి, ఛైర్‌పర్సన్‌గా అనురాధ, వైస్ ఛైర్‌పర్సన్‌గా అలివేలమ్మను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో 23వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జి అడ్డ మహేష్, 13వ వార్డు ఇన్‌ఛార్జి వెంకీ, నాయకులు చింతపులుసు పెద్దన్న, రిటైర్డ్ జైలర్ వెంకటేష్, రజక నారాయణస్వామి, హుస్సేన్, ముత్యాలప్ప, అభి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కొత్తపేట మునిసిపల్ రైల్వే హై స్కూల్ కమిటీ చైర్మన్‌గా గరుగు మల్లికార్జున ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ,వైస్ చైర్మపర్సన్‌గా మంజులతో పాటు మరో 27 మందిని కమిటీ సభ్యులు గా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఇన్‌ఛార్జి హరీష్, నాయకులు జింకా చంద్రశేఖర్,సాకే.ఓబిలేసు,బిల్లే. శీనా,ఉపాధ్యాయులు పెద్దారెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : మండలంలో గురువారం నిర్వహించిన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ(ఎస్‌ఎంసి) ఎన్నికల్లో టిడిపి మద్దతుదారులు ఏకగ్రీవమయ్యారు. మంత్రి సవిత సూచన మేరకు టిడిపి నాయకులు మండలంలోని అన్ని పాఠశాలల్లో ఎన్నికలను పర్యవేక్షించారు. కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, కౌన్సిలర్లు గిరి, హనుమంతు, నాయకులు దాదు, కన్నాస్వామి తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి : మండల వ్యాప్తంగా 58కి గానూ 57 పాఠశాలల్లో ఎస్‌ఎంసి ఎన్నికలు నిర్వహించారు. ఆయా పాఠశాలలకు కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, సభ్యులను ఎన్నుకున్నారు. మైదుగోళం ప్రాథమికోన్నత పాఠశాలలో కోరం లేకపోవడం వల్ల ఎన్నికను వాయిదా వేసినట్లు ఎంఇఒ నాగరాజునాయక్ తెలిపారు. ఛైర్మన్లుగా రవి, షఫీ, సోము, సుజాతమ్మ, సోము ఎన్నికయ్యారు.



బుక్కపట్నం మండలంలో కమిటీ ఛైర్మన్ పుష్పవతికి డిక్లరేషన్ ఫారం అందజేస్తున్న అధికారి

సోమందేపల్లి : మండలంలోని 42 ప్రైమరీ, 9 యుపి, 6 హైస్కూల్స్, ఒక కెజిబివిలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు సజావుగా జరిగాయని ఎంఇఒ ఆంజనేయనాయక్ తెలిపారు. మొత్తం 57 పాఠశాలల్లో హెచ్‌ఎంల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా, మేకలపల్లి ఉన్నత పాఠశాలలో కోరం లేకపోవడం వల్ల వాయిదా వేశారు. సోమందేపల్లి హైస్కూల్‌లో కురుబ ప్రభాకర్, రంగేపల్లి యుపి స్కూల్‌లో ఎంఎన్.శివశంకర్ ఛైర్మన్లుగా ఎన్నికయ్యారు. కెజిబివిలో మహిళకు అవకాశం ఇచ్చారు. టిడిపి మండల కన్వీనర్ సిద్దలింగప్ప, నీరగంటి చంద్రశేఖర్, మాజీ జడ్పిటిసి వెంకటరమణ, డివి. ఆంజనేయు లు, పట్టణ కన్వీనర్ వడ్డే సూరి ఎన్నికలను పర్యవేక్షించారు.

మడకశిర రూరల్ : మండలంలోని ఉక్కడం రంగాపురం పాఠశాలలో హెచ్‌ఎం సురేష్‌బాబు, ఉపాధ్యాయులు రిజ్వాన్ సమక్షంలో ఎస్‌ఎంసి ఎన్నిక నిర్వహించగా ఛైర్‌పర్సన్‌గా నాగమణి, వైస్ ఛైర్మన్‌గా షఫీఉల్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదిరెడ్డిపాలెం పాఠశాలలో హెచ్‌ఎం హేమలత, ఉపాధ్యాయులు శివన్న ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించగా ఛైర్‌పర్సన్‌గా వలినాక్షి, వైస్ ఛైర్‌పర్సన్‌గా అలివేలమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పత్తికుంట పాఠశాలలో హెచ్‌ఎం నందిని, ఉపాధ్యాయులు కాంతరాజు ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించగా ఛైర్‌పర్సన్‌గా అనూష, వైస్ ఛైర్‌పర్సన్‌గా రాధమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అగళి : మండలంలోని 28 ఎంపీపీ, 7 జడ్పీ హైస్కూళ్లలో ఎస్‌ఎంసి ఎన్నికలు సజావుగా జరిగాయి. అన్ని పాఠశాలల్లో టిడిపి మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. అన్ని పాఠశాలల్లో ఎన్నికలు సజావుగా జరిగినట్లు ఎంఇఒ సురేష్ బాబు తెలిపారు. మడకశిర సిఐ రాజకుమార్, ఎస్ఐ వీరేష్, బందోబస్తు నిర్వహించారు.

అమరాపురం : మండలంలోని జడ్పీ హైస్కూళ్లు, ఎంపియుపి, ప్రాథమిక, ఆదర్శ, కెజిబివి, అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు ఎంఇఒ రాఘవయ్య తెలిపారు.

రొద్దం : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో హెచ్‌ఎంల ఆధ్వర్యంలో ఎస్‌ఎంసి ఎన్నికలు నిర్వహించి ఛైర్మన్లు, వైస్ ఛైర్మను, సభ్యులను ఎన్నుకున్నారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టారు.

పంటనమోదు తప్పనిసరి

ప్రజాశక్తి - కొత్తచెరువు

ఖరీఫ్ లో పంట సాగు చేసిన రైతులు పంట నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలని వ్యవసాయ అధికారి నటరాజు తెలిపారు. మండల వ్యాప్తంగా సిబ్బంది ఈ క్రాప్ నమోదును చేపట్టారు. ఈ నేపథ్యంలో మండలంలోని కోడప గానిపల్లిలోని రైతుల పొలాల్లో ఈక్రాప్ నమోదు కార్యక్రమాన్ని ఎఒ గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రెడ్డప్ప, కౌశిక్, తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : ఖరీఫ్ 2024 వ సంవత్సరానికి సంబంధించి రైతులు స్థానిక రైతు సేవా కేంద్రంలలోని సిబ్బంది వద్ద పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ చెప్పారు. పంట నమోదు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.

పరిగి : మండలంలోని బోరెడ్డిపల్లి గ్రామాల్లో ఈ పంట నమోదు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిణి విజయభారతి, హార్టికల్చర్ ఆఫీసర్ మహేష్ నాయక్ పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పంట సాగుచేసిన ప్రతి రైతు సెప్టెంబర్ 15వ తేదీలోపు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలన్నారు. ఈ పంట నమోదు చేసుకోకపోతే రైతులకు పంట నష్టపరిహారం ఇన్సూరెన్స్ లాంటి పథకాలు వర్తించవని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ పావని, గ్రామ సహాయకులు శివ, శోభ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్‌పై సమీక్ష

ప్రజాశక్తి - కొత్తచెరువు రూరల్

గ్రామీణ నీటి సరఫరా విభాగంలోని జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా పల్స్ సర్వే నిర్వహించాలని ఎంపిడివో మహబూబ్ వలి, గ్రామీణ నీటి పారుదల ఇంజనీర్ ఓబులేసు ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. గురువారం మండలకేంద్రంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు గ్రామంలోని ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించాలన్నారు. ఈ సర్వే ఈనెల 14 తేదీలోపు పూర్తి చేయాలని ఇఒఆర్‌డి ఇందిరాబాల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

పశువులకు ఉచిత గర్భకోశ చికిత్సశిబిరం

ప్రజాశక్తి బత్తలపల్లి

పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు సంబంధించిన పశువులకు మండలంలోని అప్రాచెరువులో ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాన్ని నిర్వహించినట్లు వెటర్నరీ ఎడి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఎ జిల్లా కార్యనిర్వహణాధికారి డాక్టర్ టి.వి.సుధాకర్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్, వెటర్నరీ సహాయ సంచాలకులు డాక్టర్ ఎం.శ్రీనివాసులు, డాక్టర్ గురునాథ్ రెడ్డి, పశువైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - బత్తలపల్లి

బత్తలపల్లిలో రజక అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన గంగమ్మ ఆలయ నిర్మాణానికి వైసిపి మాజీ కన్వీనర్ బగ్గిరి భయపరెడ్డి రూ. 20వేలు విరాళం అదించారు. గురువారం తనను కలిసిన రజక అభివృద్ధి కమిటీ సభ్యులకు ఆయన ఈ నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో రజక అభివృద్ధి కమిటీ నాయకులు,దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గాండ్లపెంట తహశీల్దార్‌గా వేణుగోపాల్

ప్రజాశక్తి - గాండ్లపెంట

గాండ్లపెంట తహశీల్దార్‌గా ఎం. వేణుగోపాల్ గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఈసందర్భంగా విఆర్‌ఒలు, విఆర్‌ఎలు, పలువురు ప్రజాప్రతినిధులు నూతన తహశీల్దార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే

ప్రజాశక్తి అమడగూరు

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ప్రెషర్స్‌డే నిర్వహించారు. కళాశాల లో కొత్తగా చేరిన జూనియర్ విద్యార్థులను సీనియర్ విద్యార్థులు సాదరంగా స్వాగతించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

19న వికలాంగ ఉద్యోగుల సమావేశం

ప్రజాశక్తి- చిలమత్తూరు

గ్రామ వార్డు సచివాలయ వికలాంగఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 19 న గాంధీ నగర్ ఎన్‌జిఒ హోంలో నిర్వహించే రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయాలని గ్రామవార్డు సచివాలయ వికలాంగ ఎంప్లాయస్ అసోషియేషన్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశ్వర్థ కోరారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర కమిటీతో పాటు జిల్లా కమిటీలను ఎన్నిక చేయడం జరుగుతుందని అన్నారు.

ధర్మవరం తహశీల్దార్‌గా నటరాజ

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ధర్మవరం తహశీల్దార్‌గా జి. నటరాజ బాధ్యతలు స్వీకరించారు. ఈయన కర్నూల్ జిల్లా ఓర్వకల్లు మండలం నుంచి బదిలీ అయ్యారు. సందర్భంగా నటరాజ మాట్లాడుతూ మండల ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం కార్యాలయ అధికారులు సిబ్బంది నటరాజుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌డిటి ఈశ్వరయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్పొరేట్ కంపెనీలను బహిష్కరించాలి : సిఐటియు



మాట్లాడుతున్న పుట్టపర్తి సిఐటియు మండల కన్వీనర్లు

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

బడా కార్పొరేట్ కంపెనీలను బహిష్కరించాలని, వారి దోపిడీని అరికట్టాలని సిఐటియు మండల కన్వీనర్లు పైపల్లి గంగాధర్, పెడబల్లి బాబా అన్నారు. ఈ మేరకు వారు గురువారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 9వ క్విట్ ఇండియా రోజున బడా కార్పొరేట్ కంపెనీలను బహిష్కరించాలనే నినాదంతో నిరసన కార్యక్రమాలు మండల వ్యాప్తంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్ కె యం పిలుపులో భాగంగానే ఈ కార్యక్రం చేపడుతున్నామన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం బడా కార్పొరేట్ కంపెనీలకు రాయితీలను, రుణాలను మంజూరు చేసిందన్నారు. వ్యవసాయ రంగంలో రైతులకు అనుకూలమైన రుణ విమోచన చట్టం, విత్తన చట్టం, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయమంటే కనీసం పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ ఉత్పత్తులను పది రెట్లు ఎక్కువగా అమ్ముతున్న బడా కార్పొరేట్ కంపెనీలకి అనేక రాయితీలను రుణాలను ప్రజాధనాన్ని ఉదార స్వభావంతో అందిస్తున్నారని మండిపడ్డారు. దేశానికి అన్నం పెట్టే రైతుకు మాత్రం నోట్లో మట్టి కొడుతున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా సంయుక్త కిషన్ మోర్చా పిలుపులో భాగంగా అన్ని జిల్లా మండల కేంద్రాలలో బడా కార్పొరేట్ కంపెనీల ఎదుట లేదా జిల్లా మండల కార్యాలయాల ఎదుట నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ కూలీలు, పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

కామ్రేడ్ ఎంవి.రమణ పోరాటం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్



ఎంవి. రమణ మృతదేహానికి పరిటాల శ్రీరామ్ నివాళి

ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు, సీపీఐ సీనియర్ నాయకులు మాలపాటి వెంకటరమణ(82) మృతి ఉమ్మడి అనంత జిల్లాకు తీరని లోటు అని ఆయన పోరాటం స్ఫూర్తిదాయకమని టిడిపి ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రమణ మృతివార్త తెలుసుకున్న పరిటాల శ్రీరామ్ రాంనగర్‌లోని ఎంవి రమణ ఇంటికి వెళ్లిఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో పేదల పక్షాన అనేక పోరాటాలు చేసిన గొప్ప నాయకుడు రమణ అని అన్నారు. వ్యక్తిగతంగా ఆయనతో తమ కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని శ్రీరామ్ అన్నారు. తమ తాత పరిటాల శ్రీరాములు, నాన్న పరిటాల రవీంద్రతో ఆయనకు మంచి సంబంధాలు ఉండేవని గుర్తు చేసుకున్నారు.

మీడియా ప్రతినిధులపై హెచ్‌ఎం దురుసు ప్రవర్తన

ఉన్నతాధికారులకు ఫిర్యాదు

ప్రజాశక్తి - తనకల్లు

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన స్కూల్ కమిటీ ఎన్నికలకు కవర్ చేయడానికి వెళ్లిన స్థానిక మీడియా ప్రతినిధులపై ఆ పాఠశాల హెచ్‌ఎం దురుసుగా ప్రవర్తించారు. కమిటీ ఎన్నిక సమయంలో మీడియాకు అనుమతి లేదని బయటే ఉండాలని హెచ్‌ఎం ఖాదర్‌వలి విలేకరులను బయటే నిలువరించారు.ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రుల ముందు చులకనగా మాట్లాడారు. తాము ఎన్నికలు జరుగుతున్న విధానాన్ని పరిశీలించడానికి వచ్చామని వివరించినా ఆయన పట్టించుకోలేదు. దీంతో విలేకరులు హెచ్‌ఎం వైఖరిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. పాత్రికేయులపై వివక్ష చూపిన ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి : కలెక్టర్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

జిల్లాలోని జర్నలిస్టుల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. గురువారం స్థానిక జర్నలిస్టులు కలెక్టర్‌ను కలసి తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పాత్రికేయుల యూనియన్ నాయకులు మాట్లాడుతూ జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థలలో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను గతంలో అమలు చేశారని ప్రస్తుతం ఆ సౌకర్యం కల్పించాలని కోరారు. పుట్టపర్తిలో ప్రెస్‌క్లబ్ లేకపోవడంతో జర్నలిస్టులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అనువైన చోట స్థలం కేటాయిస్తే దాతలు సహకారంతో ప్రభుత్వ నిధులతో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం చేసుకుంటామని కోరారు. అలాగే జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని గృహ నిర్మాణాలకు నిధులు మంజూరు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. స్పందించిన కలెక్టర్ ప్రభుత్వ నిబంధనల మేరకు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయుల యూనియన్ నాయకులు పుల్లయ్య, శ్రీనివాసులు, శంకర్, కేశవ, బసప్ప, మురళి, వెంకటేష్, రామాంజనేయులు, సాయికుమార్, నాగరాజు, రవిశంకర్, శివ సాయి తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న విలేకరులు



ప్రతిభా విద్యార్థికి ప్రోత్సహాన్ని అందజేస్తున్న దృశ్యం

ప్రతిభా విద్యార్థులకు ప్రోత్సాహకాలు


ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతిలో 540 మార్కులు సాధించిన విద్యార్థులకు తొగట వీర క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులను గురువారం అందజేశారు. తొగట వీర క్షత్రియ కుల బాంధవుల ఆర్థిక సహాయ సహకారాలతో చేపట్టిన ఈ కార్యక్రమంలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేసినట్లు ఆ సంఘం అధ్యక్షులు బండారు ఆదినారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి శంకర్ యుగంధర్, మాజీ పట్టణ అధ్యక్షులు శ్రీరాములు, లింగం చంద్రశేఖర్, పూజారి నారాయణ, లోకేష్, బంధనాదం రమణ, నీలురు సత్యనారాయణ, ఉమ్మడిశెట్టి ప్రసాద్, బీరే శ్రీరాములు నీలూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్లీనరీని విజయవంతం చేయండి

ప్రజాశక్తి - కొత్తచెరువు

కొత్త చెరువులో శుక్ర(నేడు), శనివారాల్లో జరిగే ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు పవన్ కుమార్ కోరారు. ఈ మేరకు గురువారం మండలకేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులపాటు ఈ ప్లీనరీ సమావేశాన్ని కొత్తచెరువులోని శాంతినికేతన్ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని విద్యార్థులు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ప్రజాసంఘం నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి హర్ష కమిటీ సభ్యులు హరి తదితరులు పాల్గొన్నారు



పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

నేరాలు ఘోరాలు

చోరీ కేసులో నిందితులు అరెస్టు

రూ.11 లక్షల నగదు, 3కేజీల వెండి వస్తువులు స్వాధీనం

ప్రజాశక్తి - కదిరి టౌన్

పట్టణం లోని బైపాస్ రోడ్డులో ఉన్న యామిని మెడికల్ దుకాణంలో సోమవారం జరిగిన చోరీ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసి వారి నుండి రూ. 10, 30,500 నగదు, 3 కిలోల వెండి ఇతరత వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వి.రత్న తెలిపారు.ఈ మేరకు గురువారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అడిషనల్ ఎస్పీ విష్ణు, డీఎస్పీ శ్రీలతతో కలసి నిందితుల అరెస్టుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. పట్టణంలో మధుసూదన్ అనే వ్యక్తి నిర్వహించే మెడికల్ స్టోర్‌లో జరిగిన చోరీకి సంబంధించి కేసు నమోదు చేసిన విచారణ చేపట్టామన్నారు. సిసి టివి ఫుటేజీ ఆధారంగా మెడికల్ స్టోర్ లో పనిచేస్తున్న షేక్ హైదరవలితో పాటు అతనికి సహకరించిన షేక్ అల్తాఫ్, మహేష్, కొండపాల్యం ఖాజాపీరా అరెస్టు చేశామన్నారు. 48 గంటల్లోనే కేసును ఛేదించి నిందితుల దగ్గరున్న నగదుతో పాటు వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడు హైదర్‌వలి పది సంవత్సరాలుగా దుకాణంలో నమ్మకంగా ఉంటూ యజమాని వ్యక్తిగత పనిమీద బెంగళూరు వెళ్లడంతో ఇదే అదునుగా భావించి యజమాని భార్యకు తెలియకుండా ఇంటిలోకి ప్రవేశించి నగదు, వెండి వస్తువులు అపహరించారన్నారు. కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన సిఐ పుల్లయ్య, ఎస్ఐ బాబ్జాన్‌తో పాటు పోలీసులను అభినందించి రివార్డులను ప్రకటించామన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక టీమును ఏర్పాటు చేసి దొంగతనాలపై నిఘా పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.



చోరీ కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ

స్కూటీని ఢీకొన్న లారీ.. వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పెనుకొండ

స్కూటీని లారీ ఢీ కొనడంతో ఒకరు మృతి చెందిన సంఘటన గురువారం మండలంలోని కియా కార్ల పరిశ్రమ సమీపంలో జరిగింది. కియా ఎస్ఐ రంగడు తెలిపిన వివరాలు.. చెన్నేకొత్తపల్లి మండ లంలోని పెనుబోలు గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ(35) ధర్మవరంలో హెచ్‌పి గ్యాస్ డెలివరీ బాయ్‌గా పని చేసేవాడు. ఈ నేపథ్యంలో రెండు రోజులు సెలవు పెట్టి పెనుకొండకు వచ్చి తిరిగి గురు వారం ఉదయం స్కూటీలో సొంతూరు బయల్దేరాడు. మార్గమధ్యలో కియా పరిశ్రమ మెయిన్ గేట్ వద్ద వెనుక నుంచి ఓ లారీ వేగంగా ఢీకొట్టి స్కూటీని లాక్కెళ్లింది. ఈ ప్రమాదంలో లక్ష్మీనారాయణ తలపై లారీ వెళ్లడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. అతడికి భార్య లక్ష్మీనారాయణమ్మ, ఇద్దరు కుమా ర్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కొత్త క్రిమినల్ చట్టాలను నిలుపుదల చేయాలని వినతి

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త క్రిమినల్ చట్టాలను నిలుపుదల చేసి పాత చట్టాన్ని అమలుపరచాలని ధర్మవరం న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు గురువారం స్థానిక ఆర్డీవో వెంకట శివరామిరెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. పార్లమెంటులో ఈ బిల్లును ఆమోదించేటప్పుడు ప్రతిపక్షాలకు చెందిన 146 మంది పార్లమెంట్ మెంబర్లను సస్పెండ్ చేసి కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాలను ఆమోదించిందని విమర్శించారు. న్యాయనిపుణులతో చర్చ జరిగే వరకు ఈ చట్టాలను నిలుపుదల చేయాలన్నారు. ఇప్పటికే బెంగాల్ ప్రభుత్వం ఈ మూడు క్రిమినల్ చట్టాల అమలు చేయరాదని అసెంబ్లీ తీర్మానం చేయించి కేంద్ర ప్రభుత్వానికి పంపిందన్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అసెంబ్లీ లో తీర్మానం చేయాలని, ఈ చట్టాలను నిలుపుదలకు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఇడపబత్తిని ప్రసాద్, మోహన్, ప్రసాద్, పెద్దన్న, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

నాగబాబును కలిసిన జనసేన నాయకులు

ప్రజాశక్తి - కొత్తచెరువు

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబును కొత్తచెరువు మండల జనసేన నాయకులు గురువారం కలిశారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ మండల కన్వీనర్ పూల శివప్రసాద్ తదితరులు నాగబాబును కలిశారు. ఈసందర్భంగా ఆయన పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియపై గురించి అడిగినట్లు శివప్రసాద్ తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని ఆయనకు వివరించామన్నారు.